క్లుప్తంగా

ఒత్తిడి వీడితేనే విజయం



అవగాహన కల్పిస్తున్న నర్సింగరావు

ఆమదాలవలస రూరల్: విద్యార్థులు ఒత్తిడి వీడి పట్టుదలతో శ్రమిస్తే విజయం తప్పక సిద్ధిస్తుందని శివాని ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ సనపల నర్సింగరావు అన్నారు. చిట్టివలసలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా గురువారం ఒత్తిడిని అధిగమించడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విషయాన్ని పాజిటివ్‌గా తీసుకుని ముందుకు సాగాలన్నారు. క్రమశిక్షణతో మెలిగితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ జలుమూరు రవిబాబు, కుసిమి పీహెచ్‌సీ వైద్యులు కె.వి.రత్నం తదితరులు పాల్గొన్నారు.

అలుదులో చలివేంద్రం ఏర్పాటు



మజ్జిగ అందజేస్తున్న యువజన సంఘం సభ్యులు

సారవకోట: మండలంలోని అలుదు గ్రామంలో జాతీయ రహదారిని ఆనుకుని గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. విజయాంభియా యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చల్లా ఆనందరావు బాటసారులకు మజ్జిగ అందజేశారు. సంఘ సభ్యులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు



దోమల నివారణ మందు పిచికారీ చేయిస్తున్న వైద్యసిబ్బంది

సరుబుజ్జిలి: దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా మలేరియా నివారణ అధికారి పి.వి.సత్యనారాయణ తెలిపారు. వెన్నెవలస జవహర్ నవోదయ, గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో మలేరియా, డెంగీ, ఫైలేరియా వ్యాధులు సోకకుండా సింథటిక్ ఫైరిత్రి ద్రావణాన్ని గురువారం పిచికారీ చేయించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ మోహనరావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ



మజ్జిగ అందిస్తున్న మాజీ కౌన్సిలర్ శ్యామలరావు తదితరులు

ఆమదాలవలస: వేసవి నేపథ్యంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారవేత్తలు ముందుకు రావాలని వైఎస్సార్ సీపీ మున్సిపల్ మాజీకౌన్సిలర్ దుంపల శ్యామలరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని జ్యుడీషియల్ కోర్టు ఎదురుగా గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రయాణికులకు మజ్జిగ, మంచినీరు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎండా విశ్వనాథం, పలువురు వర్తకులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ ఆసరా సభ

పోలాకి: మండలంలోని బెలమర జంక్షన్ వద్ద శుక్రవారం వైఎస్సార్ ఆసరా మూడో విడత సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఈశ్వరరావు తెలిపారు. సమావేశ నిర్వహణ ఏర్పాట్లను సిబ్బందితో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు ఆరు వేల మంది లబ్ధిదారులకు తొమ్మిది కోట్లు రూపాయలు జమ కానున్నాయని ఏపీఎం రాజారావు తెలిపారు. అంతకుముందు మండల పరిషత్ సలహాదారు ముద్దాడ భైరాగినాయుడు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. సమావేశానికి ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు.

కొత్తూరులో ఆసరా చెక్కుల పంపిణీ నేడు

కొత్తూరు: కొత్తూరులో ఈ నెల 31న ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి చేతుల మీదుగా వైఎస్సార్ ఆసరా చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు ఏపీఎం టి.త్రినాథమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులంతా హాజరుకావాలని కోరారు.

ముగిసిన మందలమ్మ ఆలయ వార్షికోత్సవం

సారవకోట: మండలంలోని బొంతు జంక్షన్‌లో మందలమ్మ ఆలయ వార్షికోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు.



ఎల్.ఎన్.పేట: చింతలబడవంజ రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలసలో సీతారాముల ఉత్సవ విగ్రహాలు ఊరేగిస్తున్న భక్తులు



నరసన్నపేట: జట్టు కళాశీ సంఘ భవనం వద్ద శ్రీరామ నవమి ఉత్సవాల్లో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

రఘువంశ రామయ్య.. సుగుణాల సీతమ్మ!

● వాడవాడలా శ్రీరామనవమి వేడుకలు ● వైభవంగా కల్యాణోత్సవం

శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా గురువారం పల్లెలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సీతారాముల కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి కల్యాణ ఘట్టాన్ని వీక్షించి ఆనందపరవశులయ్యారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



హిరమండలం/పాతపట్నం: సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే



కొత్తూరు: పారాపురం సీతారామ మందిరంలో సీతారాముల కల్యాణం



నరసన్నపేట: భవానీపురంలో సీతారాముల కల్యాణోత్సవం



పోలాకి: వెదుళ్లవలసలో అన్నదానం



సారవకోట: చిన్నగుజ్జువాడలో కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



మెళియాపుట్టి: కొసమాలలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం



నరసన్నపేట:లక్ష్మీ టాకీస్ వద్ద రామాలయంలో పూజలు చేస్తున్న అర్చకులు



బూర్జ: భగీరథపురంలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న పల్సస్ సీఈఓ గేదెల శ్రీనుబాబు



పొందూరు: లైదాం శివానంద ధర్మక్షేత్రంలో గణపతి హోమం చేస్తున్న దృశ్యం



సారవకోట: పెద్దలంబలో సీతారాముల కల్యాణం చేయిస్తున్న రుత్వికులు



ఆమదాలవలస రూరల్: అక్కులపేటలో సీతారాముల కల్యాణం



కొత్తూరు: సీతారామ మందిరం వద్ద కోలాట ప్రదర్శన



ఎల్.ఎన్.పేట:తురకపేటలో సీతారాములు కల్యాణం



పాతపట్నం: రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు



పాతపట్నం: పెద్దలోగిడిలోని రామాలయంలో భక్తులు



ఆమదాలవలస: చింతాడలో సీతారాములు కల్యాణోత్సవంలో పూజలు చేస్తున్న దంపతులు



సరుబుజ్జిలి: వీరమల్లిపేటలో శ్రీరామనవమి ఉత్సవాలు



జలుమూరు: శ్రీముఖలింగంలో స్వామివారి కల్యాణం

పేరుకుపోయిన గుర్రపుడెక్క



పూడికలతో నిండిన ఇందమ్మ చెరువు

ఎల్.ఎన్.పేట: మండలంలోని సుమంతాపురం గ్రామ పరిధిలో ఇందమ్మ చెరువు గుర్రపుడెక్క, నాచు మొక్కలతో నిండిపోయింది. సాగునీటి నిల్వ సామర్థ్యంతో పాటు నీటి ప్రవాహానికి అడ్డంకిగా నిలిచిందని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్, ఉపాధి హామీ పథకం అధికారులు స్పందించి గుర్రపు డెక్క తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

సారవకోట: సారవకోట పోలీసుస్టేషన్‌లో శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలను వేలం వేయనున్నట్లు ఎస్ఐ అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమంగా మద్యం తరలిస్తున్న కేసులో పట్టుబడిన వాహనాలను వేలం వేస్తున్నామని, ఆసక్తి ఉన్న వారు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే రెడ్డి శాంతి పరామర్శ

కొత్తూరు : కొత్తూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నేత పడాల లక్ష్మణరావు (కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి భర్త) అనారోగ్యానికి గురికావడంతో ఆయన్ను ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం పరామర్శించారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు గండివలస ఆనందరావు, పంకజదాస్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

కొత్తూరు: మండలంలోని కొత్తూరు, గురండి పంచాయతీల్లో సర్పంచ్‌లు పడాల కృష్ణవేణి, బోర సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో గురువారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాలను కార్మికులు తొలగించారు. ప్రత్యేక వాహనం ద్వారా చెత్తను డంపింగ్ యార్డుకు తరలించారు.



కొత్తూరులో చెత్తను తరలిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

బాబోయ్ కుక్కలు

ఎల్.ఎన్.పేట: మండల కేంద్రం ఎల్.ఎన్.పేటతో పాటు ప్రధాన కూడళ్ల వద్ద వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. చికెన్, చేపల మార్కెట్‌ల వద్ద వ్యర్థాలు తింటూ ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులపై దాడి చేస్తున్నాయి. బొర్రంపేట, తురకపేట, శ్యామలాపురం, మోదుగువలస కూడళ్లలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. పంచాయతీ పాలకులు స్పందించి కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ఎల్.ఎన్.పేటలో కుక్కల సంచారం

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

మెళియాపుట్టి: ఏజెన్సీ గ్రామాల్లోని గిరిజన యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు (ఎస్పీ కప్) ప్రారంభించినట్లు పాతపట్నం సీఐ ఎం.వినోద్‌బాబు తెలిపారు. గురువారం పెద్దమడి ఆశ్రమ పాఠశాల మైదానంలో ఎస్పీ క్రికెట్ కప్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి దోహదపడతాయని చెప్పారు. గెలుపోటములు సమానంగా స్వీకరించాలని కోరారు. టోర్నీలో 20కి పైగా జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఎస్సై టి.రాజేష్, సూర్య తదితరులు పాల్గొన్నారు.



మెళియాపుట్టి: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ వినోద్‌బాబు

కొత్తూరు: యువత క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని ఎస్ఐ ఎం.గోవింద అన్నారు. కమ్యూనిటీ పోలీస్‌లో భాగంగ ఎస్పీ ఆదేశాల మేరకు కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్లను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి చూపాలన్నారు. క్రీడాకారులకు ఉద్యోగాల భర్తీలో రిజర్వేషన్ ఉంటుందన్నారు. విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేస్తామన్నారు. కార్యక్రమములో ఏఎస్ఐ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నం: నీలమణిదుర్గ ఆలయం సమీపంలోని రియల్ ఎస్టేట్ మైదానంలో గురువారం ఎస్పీ కప్ వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్‌కప్‌–2022 పోటీలను పాతపట్నం సీఐ ఎం.వినోద్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. స్నేహపూరిత వాతావరణం కలిగించడానికి క్రీడలు దోహదపడతాయన్నారు. విజేతలకు ఎస్పీ రాధిక చేతుల మీదుగా ట్రోఫీ అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎన్.కామేశ్వరరావు, పీడీ శేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



కొత్తూరు: క్రీడాకారులతో మాట్లాడుతున్న ఎస్ఐ గోవింద



పాతపట్నం: పోటీలను ప్రారంభిస్తున్న సీఐ

బంతి పూలతో భలే ఆదాయం

నరసన్నపేట: మండలంలోని వీఎన్‌పురానికి చెందిన ముద్దాడ జగ్గునాయుడు బంతి పూల సాగు చేస్తూ మంచి ఆదాయం పొందుతున్నారు. తనకున్న 20 సెంట్ల పొలంలో వరి అనంతరం బంతి పూల సాగు చేస్తున్నారు. ప్రస్తుతం కిలో పూలు రూ.150 ధర పలుకుతున్నాయని చెబుతున్నారు. గత రెండేళ్లతో పోల్చితే ఈ ఏడాది బంతిపూలు గిట్టుబాటు అవుతున్నాయని జగ్గునాయుడు తెలిపారు.



వీఎన్‌పురంలో బంతిపూల సాగు